రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలింపిక్స్‌లో అజయ్‌కు బంగారు పతకం

విశాలాంధ్ర-బాడంగి : స్థానిక బాడంగి పిఎంశ్రీ జడ్పీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మేథో వైకల్య దివ్యాంగుడు రాజాన అజయ్ సమగ్ర శిక్ష, రాష్ట్ర స్పెషల్ ఒలింపిక్ భారత్ కమిటీ సంయుక్త నిర్వహణలో హీల్ పారడైజ్ స్కూల్ అగిరిపల్లిలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్-2025 క్రీడాపోటీలో ప్రతిభ చూపించి మేథో వైకల్యం హయ్యర్ ఎబిలిటీ 100 మీటర్ల పరుగులో బంగారు పతకాన్ని సాధించి జాతీయ స్పెషల్ ఒలింపిక్స్ పోటీలకు అర్హత సాధించాడు అజయ్‌ని సమగ్రశిక్ష ఏపిసి డా.ఎ రామారావు, డిఈఓ యు మాణిక్యంనాయుడు, సహిత విద్యా జిల్లా కోఆర్డినేటర్ ఎస్ సూర్యారావు, అసిస్టెంట్ ఐఈ భారతి,హెచ్ఎం, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి 10 సంవత్సరాలు జైలు శిక్ష

విశాలాంధ్ర-బొబ్బిలి : 2024 అక్టోబర్ 24న మైనర్ బాలిక తనపై జరిగిన అఘాయిత్యంపై బొబ్బిలి పోలీస్‌స్టేషన్లో పట్టణ సీఐ సతీష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. నేరం ఆరోపించబడిన కిల్లక మోహనరావు(30) చెత్తలంబ గ్రామం, లక్ష్మీపురం మండలానికి చెందిన వ్యక్తిపై విజయనగరం స్పెషల్ జడ్జ్ పోక్సో కోర్ట్ నందు చార్జ్ షీట్ ఫైల్ చేసి జిల్లా స్పెషల్ జడ్జ్ కె.నాగమణి విచారణ జరిపి నేరం రుజువు కావడంతో ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, రెండు వేల రూపాయలు జరిమాన విధించినట్లు తీర్పు ఇచ్చారు.

గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం : పిజిఆర్ఎస్ గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను తెర్లాం తహసీల్దార్ హేమంత్ కుమార్ మంగళవారం ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఆమిటి తోటపల్లి కాలువ భూ సేకరణ పై అభ్యంతరం తెలుపుతూ వచ్చిన దరఖాస్తు పై ఫీల్డ్ తనికి చేయడమైనది, ఆమిటి గ్రామంలో సర్వే నంబర్ 166-12, 166-13, 166-29లు పోరంబోకు కాలువ అని తప్పుగా నమోదు అయిందని, వచ్చిన దరఖాస్తుపై ఫీల్డ్ తనికి మరియు విచారణ జరిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్ దరఖాస్తుదారులు, రైతులు హాజరయ్యారని తహసీల్దార్ హేమంత్ కుమార్ విలేకర్లతో తెలిపారు.

భవిష్యత్తులో వివాదాలకు తావులేని రీసర్వే చేయండి

ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్

విశాలాంధ్ర-వేపాడ : ప్రభుత్వ ఆదేశాలకు మేరకు నిర్వహిస్తున్న రీ సర్వే భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా రీ సర్వే చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చల్ల జగన్ కోరారు.మండలంలోని రామస్వామి పేట గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ కే. సన్యాసినాయుడు ఆధ్వర్యంలో రామస్వామి పేట రెవెన్యూలో ఉన్న భూములకు మండలం సర్వే సిబ్బందితో మంగళవారం సర్వే చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో రైతుల భూములు దగ్గరే ఉంచి వివరాలు సేకరిస్తున్నారని అలాగే అప్పటికే ఉన్న భూస్థితిని రికార్డులో నమోదు చేస్తున్నారని.ఇన్ని చేస్తున్న రెవిన్యూలో నిత్యం సమస్యలు వస్తున్నాయని భవిష్యత్తులో రైతుల మధ్య ఎటువంటి వివాదాలు లేకుండా సర్వే చేపట్టాలని డిప్యూటీ తహసిల్దార్ కే.సన్యాసినాయుడిని సర్వే సిబ్బందిని జగన్ కోరారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందేజేత

విశాలాంధ్ర-తెర్లాం : బొబ్బిలి నియోజకవర్గానికి తెర్లాం మండలానికి చెందిన మద్రాపు చంటి మరియు మద్రాపు లక్ష్మణ కు అనారోగ్య సమస్య కారణంగా, వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వారికి సాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) మంగళవారం అందజేశారు. తెర్లాం మండలం, లోచర్ల గ్రామానికి చెందిన మద్రాపు లక్ష్మణకి రూ45,000 రూపాయలు, తెర్లాం మండలం, నందిగాం గ్రామానికి చెందిన మద్రాపు చంటి కి రూ97,000 రూపాయలు అందజేశారు టిడిపి కార్యకర్తలు విలేకర్లతో తెలిపారు.

జిన్నాంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని జిన్నాం గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని మంగళవారం సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్లు 58మంది కంటి రోగులను పరీక్షించగా 22 మందిని సర్జరీకి ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరికి బస్సు ద్వారా తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు సాయికుమార్, సాయి రేవంత్ గడసాం పీపుల్స్ ఫౌండేషన్ అధ్యక్షులు చందక సూర్యారావు క్యాంప్ జూనియర్ మేనేజర్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం

ప్రాజెక్టు పనులను పరిశీలించిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల

విశాలాంధ్ర-గుర్ల : జలవనరులశాఖా మంత్రి నిమ్మల రామానాయుడు విజయనగరం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ స్థానిక ఎమ్మెల్యే లోకం మాధవితోపాటు, రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం నెలిమర్లలోని ఆనందపురం వద్ద నిర్మాణంలో ఉన్న తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్ట్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, ప్రాజెక్ట్ మ్యాపులను తిలకించారు. ప్రాజెక్ట్ ఇంజనీర్లు మంత్రికి వివరాలు తెలియజేశారు. మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టును పూర్తి చేసినందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విజయనగరం పట్టణానికి తాగునీరు, భోగాపురం విమానాశ్రయానికి నీటి అవసరాలు తీర్చడమే కాకుండా 20 వేలు ఎకరాలకు పైగా సాగునీరు అందించే ఈ తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఎంతో అవసరమని తెలిపారు. ప్రాజెక్ట్ డైవర్షన్ కెనాల పనులు 60 శాతం, సారంగం పనులు 20 శాతం పూర్తయ్యాయని తెలిపారు. 2.7 టిఎంసిల నీటిని నిల్వ ఉంచి రిజర్వాయర్ మట్టిగట్టు పనులు 60 శాతం మేరకు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసినందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆర్ అండ్ ఆర్ కింద దాదాపు రూ.175 కోట్లు పెండింగ్ ఉందని, దానిని చెల్లిస్తామన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి సుమారు రూ.807 కోట్లు అవసరమని అంచనా వేసామన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి సుమారు రూ.18 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఒకవైపు బకాయి తీరుస్తూ, వడ్డీ చెల్లిస్తూ రాష్ట్రంలో అభివృద్ధిని కొనసాగించవలసిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉందన్నారు. తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టుకు కృషి చేసిన మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు కృషిని ఆయన కొనియాడారు. గత ప్రభుత్వంలో మెయింటెనెన్స్ కూడా చేయలేని దుర్మార్గ పరిస్థితుల్లో ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల, రాజం ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, కొండ్రు మురళి, మార్కోఫెడ్ చైర్మన్ కుర్రోతు బంగారురాజు, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు, కిమిడి నాగార్జున, కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు, ప్రాజెక్ట్ అధికారులు, ఆర్డీవో సత్యవాణి, తహసిల్దార్ ఆదిలక్ష్మి, గుర్ల, నెల్లిమర్ల కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బ్లాస్టింగ్ పదార్థాలు గిడ్డంగి అనుమతులు రద్దు చేయాలి

కలెక్టర్ గ్రీవెన్స్‌లో వావిలపాడు, చామలాదేవి అగ్రహారం గ్రామస్తులు ఫిర్యాదు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు చామలాదేవి అగ్రహారం రెవిన్యూలో సర్వే నంబర్ 4లో రాతి క్వారీ బ్లాస్టింగ్ పేలుడు పదార్థాల నిల్వ ఉంచేందుకు నిర్మించిన గిడ్డంగికి అనుమతులు రద్దు చేయాలంటూ చామలా దేవిగ్రహారం, వావిలపాడు గ్రామాల చెందిన గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.ఈ గిడ్డంగికి పంచాయతీ తీర్మానం ఇచ్చినప్పుడే గ్రామస్తులు అందరం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని అప్పుడు రెవెన్యూ అధికారులు స్పందించి పంచాయతీ అనుమతులు ఇచ్చిన గెడ్డంగి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం జరగదని చెప్పారని, కానీ గిడ్డంగి యజమాని ఏడవాక ఉమా మహేశ్వరరావు అన్ని అనుమతులు తెచ్చుకోవడం జరిగిందని చెప్తున్నాడని, గ్రామస్తులకు చుట్టుపక్కల పశువుల కల్లాలు వ్యవసాయ రైతులకు ఇబ్బందులు కలిగించే అనుమతులు ఎలా ఇస్తారని నిలదీస్తున్నారు. అలాగే గిడ్డంగి నిర్మాణ విషయంలో సమీప గ్రామాల ప్రజల అభిప్రాయం దానివలన జరిగే అనర్థాలపై గ్రామస్తులకు అధికారులు తెలియపరచవలసిన అవసరం లేదా అని మండిపడుతున్నారు. కాగా సోమవారం జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా స్పందించిన జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వేపాడ మండల తహసిల్దార్ జే. రాములమ్మకు వెంటనే కాన్ఫరెన్స్ మాట్లాడారని జనాలకు ఇబ్బంది కలిగే మందుల గిడ్డంగిని సీజ్ చేయాలని అనుమతులు ఎవరు ఇచ్చారో పరిశీలించి నివేదిక పంపించాలని, తదుపరి చర్యలు చేపడతానని శ్యామలాదేవి అగ్రహారం గ్రామస్తులకు కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హామీ ఇచ్చారు. ఈ ఫిర్యాదులో వావిలపాడు, చామలాదేవీ అగ్రహారం గ్రామాల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు.ఆధునిక నిర్మాణాలు,వాతావరణ మార్పుల నేపథ్యంలో చాలా పక్షి జాతులు అంతరిస్తున్న పరిస్థితి ఏర్పడిందని వాటిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా పిచ్చుకలు అంతరించి పోయే పక్షి జాతుల్లో మొదటి వరుసలో ఉన్నాయనీ, నగరీకరణ, పల్లెల్లో కూడా మారుతున్న జీవన శైలి, పర్యావరణం వల్ల అంతటా ఈ ప్రమాదం ముంచుకు వస్తోందని తెలిపారు. పక్షుల సంరక్షణకు ప్రధానంగా వేసవిలో వాటికి అవసరమైన వాతావరణ కల్పనకు విశాఖపట్నం కు చెందిన గ్రీన్ క్లైమేట్ సంస్థ ప్రతినిధులు మట్టి పాత్రలను పంపిణీ చేసారని వారి ప్రయత్నాన్ని అభినందించారు. ఎవరికి వారేస్వచ్ఛందంగా వారి ఇళ్లల్లో పక్షుల సంరక్షణకు ముందుకురావాలని తాము కూడా పక్షుల సంరక్షణకు తమ ఇంట్లో మట్టి పాత్ర ను ఏర్పాటు చేసి అవి సేదదీరే ఏర్పాటు చేసామని తెలిపారు. పూర్వం మన ఇళ్లల్లో,పశువుల శాలల్లో చూరుకి వరి కంకులు వేలాడదీసే వారని, పిచ్చుకలు, ఇతర చిన్న పక్షులు హాయిగా వచ్చి చేరేవనీ తెలిపారు. ఆ అలవాటుని మళ్లీ మనం వాడుకలోకి తీసుకురావాలనీ, జీవవైవిధ్యం, జీవ సంరక్షణ పట్ల విద్యార్థుల్లో అవగాహన కలిగించాల్సి వుందన్నారు. వారితో తదనుగుణమైన చర్యలు చేయించాలని సూచించారు.పెద్ద సభల్లో ఉపన్యాసాల కంటే క్షేత్ర స్థాయిలో చిన్న చిన్న సమూహాలకు నేర్పే అలవాట్లు సమాజంలో పెద్ద మార్పు ని తీసురాగలన్నారు. ఈ బాధ్యత అందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.

మే నెలాఖరులోగా సారా రహిత జిల్లా

- ముడిసరుకుల అమ్మకాలపై దృష్టి పెట్టాలి
- ఫిర్యాదులకోసం టోల్‌ఫ్రీ నెంబరు 14405
- కలెక్టర్ సేతు మాధవన్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : మే 31 నాటికి సారా రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ కోరారు. నాటు సారాకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబరు 14405 కు విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఎపి ప్రభుత్వ ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవోదయం 2.0 కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో నాటుసారా నిర్మూలన సమన్వయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, గ్రామాల్లో ఎక్కడా సారా తయారీ గానీ, వినియోగం గానీ జరగడం లేదని అన్ని పంచాయితీల నుంచి తీర్మానాలు తీసుకొనే ప్రక్రియను మే 15లోగా పూర్తి చేయాలని కోరారు. అలాగే మండలాల నుంచి తీర్మానాలను కూడా త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ముఖ్యంగా అన్ని గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. టోల్‌ఫ్రీ నెంబరు 14405కు విస్తృత ప్రచారం కల్పించాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ సచివాలయాల్లో ఈ నంబరుకు సంబంధించిన పోస్టర్లను ఉంచాలని సూచించారు. మహిళా సంఘాల సమావేశాల్లో ఈ నంబరుకు ప్రాచుర్యం కల్పించాలన్నారు. సారా తయారీ, రవాణా, విక్రయాలపై మరింత నిఘా పెట్టాలని, అలాగే ముడి పదార్థాల కొనుగోలు, రవాణాపైనా దృష్టి సారించాలని సూచించారు. సారా తయారీ, అమ్మకాల వృత్తినుంచి బయటపడిన 56 కుటుంబాలకు రుణాలు, ఆటోలు తదితర ఉపకరణాలను అందజేసేందుకు కార్యక్రమాన్ని రూపొందించాలని ఆదేశించారు. ఏ గ్రామంలోనైనా గ్రామసభ పెట్టి తీర్మానం తీసుకున్న తరువాత కేసు నమోదుకాకూడదని స్పష్టం జెసి చేశారు.జిల్లాలో నవోదయం 2.0 కార్యక్రమం అమలు, తీసుకున్న చర్యలను ఎక్సైజ్ సూపరింటిండెంట్ బి.శ్రీనాధుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజ్యలక్ష్మి, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు, డిఎస్‌పి వీరకుమార్, అబ్కారీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగుల క్రీడా పోటీల్లో ఇనుముల యశ్వంత్‌కు బంగారు పతకం

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లాలో తెర్లాం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దివ్యాంగుల క్రీడా పోటీలలో ఇనుముల యశ్వంత్ బంగారు పతకం సాధించాడు. విద్యాశాఖ-సమగ్ర శిక్ష ప్రాజెక్టు, రాష్ట్ర స్పెషల్ ఒలింపిక్ భారత్ కమిటీ ఆధ్వర్యంలో హీల్ పారడైజ్ స్కూల్ అగిరిపల్లి, నూజివీడులో రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్-2025 క్రీడా పోటీలు ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ప్రజ్ఞ వైకల్యం, ఆటిజం, డౌన్ సిండ్రోమ్, మస్తిష్క పక్షవాతం వైకల్యాలు గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు జరుగు ఈ పోటీలలో జిల్లా నుండి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు. మొదటిరోజు జరిగిన క్రీడా పోటీలలో యశ్వంత్ 50 మీటర్ల క్రిపుల్డ్ వాక్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. యస్వంత్ తెర్లాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా యశ్వంత్ ను జిల్లా విద్యా మరియు సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఉన్నత అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది అభినందించారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ఎస్కార్టుగా స్పెషల్ ఎడ్యుకేటర్లు సునీల్, బంగారునాయుడు వ్యవహరిస్తున్నారు.

దంపింగ్ యార్డు తూర్పు వైపు ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు

కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం

విశాలాంధ్ర-విజయనగరం : గుణుపూరు పేట దంపింగ్ యార్డ్ ప్రాంతంలో తూర్పు వైపు ప్రహరీ గోడ నిర్మించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఆదేశాలతో డిఈ శ్రీనివాస్‌రావు, ఇతర ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి మంగళవారం దంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ తూర్పు వైపు ప్రహరీ గోడ నిర్మించనున్న నేపథ్యంలో పనులు ప్రారంభించేందుకు అవసరమైన సూచనలు, సలహాలను సిబ్బందికి ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు 39 లక్షల రూపాయలతో దంపింగ్ యార్డ్ తూర్పు వైపు ప్రహరీ గోడ నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మొత్తం 390 మీటర్ల నిడివి గల ప్రహరీ గోడ నిర్మాణానికై కౌన్సిల్ తీర్మానించిందన్నారు. దీంతో పనులు ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

వాడపల్లికి విజయనగరం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కోనసీమలో ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ దర్శనం కోసం భక్తుల సౌకర్యార్థం ఈ నెల 26 నుంచి ప్రతి శుక్రవారం విజయనగరం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నామని మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. సాక్షాత్తు నారద మహర్షి విష్ణువుకు ఇక్కడ వెంకటేశ్వరడిగా పేరు పెట్టినట్లు చెబుతారు. వరుసగా ఏడు శనివారాలు క్రమం తప్పకుండా స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకుంటే మనసులో ఉన్న కోరికలన్నీ నెరవేరుతాయి అని భక్తుల నమ్మకం అన్నారుఅన్నారు భక్తుల కోరిక మేరకు ప్రతీ శుక్రవారం రా. గం.8.00 లకు క్రొత్త సూపర్ లక్జరి బస్సు విజయనగరం నుండి బయలుదేరి శనివారం తెల్లవారుజామున4 గంటలకు లకు వాడపల్లి చేరుకొని తిరిగి మరలా ఉదయం 10 గంటలకు వాడపల్లి నుండి బయలుదేరి సాయంత్రం గం.04.00 లకు విజయనగరం చేరుతుందన్నారు. టికెట్ ధర రు.1200/- చెల్లించి బస్సు స్టేషన్ రిజర్వేషన్ కౌంటర్ నందు గాని, వెబ్ సైట్ నందు www.apsrtconline.in ద్వారా గాని టికెట్ ముందుగా బుక్ చేసుకొనవచ్చును. మరిన్ని వివరములకు 9959225620, 9494331213 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

సీతంలో డిజైన్, అభివృద్ధిపై కార్యశాల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.సి.ఇ. విభాగం ఆధ్వర్యంలో నమూనా డిజైన్, అభివృద్ధిపై కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యశాలలో విద్యార్థులు భిన్నమైన డొమైన్‌లను అనుసరించడం ద్వారా కొత్త నమూనాలను ప్రదర్శించడం జరిగింది. ఈ నమూనాలను పర్యవేక్షించడానికి జేఎన్టీయూ గురజాడ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ కె.బాబులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కొన్ని నమూనాలను ఆయన సమీక్షించి వాటిని అభినందించారు. అలాగే కొత్త రంగాలలో కొత్త నమూనాల అభివృద్ధి గురించి ఆయన విద్యార్థులతో చర్చించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రస్తుత సాంకేతికతను అర్థం చేసుకుని, కొత్త నమూనాలను తయారుచేయడానికి కృషి చేయాలన్నారు. సాంకేతికతను సరైన మార్గంలో ఉపయోగిస్తే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, ఇ.సి.ఇ విభాగాధిపతి డాక్టర్ టి.డి.వి.ఎ.నాయుడు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జోరుగా పశువులు నీటి తొట్టెలు నిర్మాణపు పనులు

మండలానికి 16 నీటి తొట్టెలు మంజూరు
ఒక్కో నీటి తొట్టె నిర్మాణానికి 30 వేలు చొప్పున మంజూరు చేసిన వైనం

విశాలాంధ్ర-మెరకముడిదాం : వేసవిలో పశువులు దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మెరకముడిదాం మండలానికి 16 పశువులు నీటి తొట్టెలును మంజూరు చేసింది. ఒక్కో నీటి తొట్టె నిర్మాణానికి ప్రభుత్వం 30 వేలు రూపాయిలు చొప్పున మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులుతో ఆయా గ్రామాల్లో నీటి తొట్టెలు నిర్మాణపు పనులు జోరుగా సాగుతున్నాయి.అయితే ఇప్పటివరకు గర్భాం, రాచగుమడాం, గరుగుబిల్లి గ్రామాల్లో నీటి తొట్టెలు పనులు పూర్తి కాగా, మిగతా గ్రామాల్లో పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ పనులు ఆయా గ్రామాల్లో వున్న ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ లు ఆధ్వర్యంలో నిర్మాణపు పనులు జరుగుతున్నాయి. నీటి తొట్టెలు నిర్మాణపు పనులును ఇంచార్జి ఏపీఓ నరేంద్ర కుమార్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. ఏది ఏమైనా వేసవి తీవ్రంగా ఉన్నందున పశువులుకు దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెలు నిర్మాణపు పనులు మండలంలో శరవేగంగా జరుగుతున్నాయని చెప్పవచ్చు.

ఆశాజనకంగా నువ్వు పంట : వ్యవసాయ అధికారి పి.నిర్మల

విశాలాంధ్ర-డెంకాడ : ఈ ఖరీఫ్ సీజన్లో నువ్వు పంట ఆశాజనకంగా ఉందని డెంకాడ మండల వ్యవసాయ అధికారి పి నిర్మల అన్నారు మంగళవారం మామిడి సంజీవరావు రైతు పొలాన్ని సందర్శించి నువ్వు పంటను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఈ ఖరీఫ్ సీజన్లో 320 ఎకరాలు నువ్వు పంట సాగు చేసినట్లు తెలిపారు. ఈపంటకు సంబంధించిన వివరాలను ఆమె వివరిస్తూ ప్రతి రైతుకు తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు తెలుస్తుందని నువ్వు పంటకు అవసరమైన విత్తనాలు పరిమాణం తక్కువగా ఉంటుందని ఒక ఎకరానికి మూడు కేజీల విత్తనాలు సరిపోతాయని ఈ పంట కాలం 110 రోజుల్లో ఉంటుందని వ్యవసాయ ఆధారంగా సాగు చేసి మంచి దిగుబడి అందించే శక్తి ఈ నువ్వు పంటకు ఉంటుందని తక్కువ రసాయనాలు తక్కువ నీటి వినియోగం తక్కువ శ్రమ నువ్వు సాగు చేయవచ్చు అని మార్కెట్లో మంచి ధర లభించే అవకాశం ఉంది కాబట్టి రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం అందించేందుకు వ్యవసాయ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు.

పశువులను రోడ్డుపై వదిలితే చర్యలు తప్పవు

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పశువులు పెంపకం యాజమాన్యాలు పశువులను మున్సిపల్ రోడ్డు పై విచ్చల విడిగా వదలకూడదని అలా వదిలితే చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్ ఎల్.రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ ఈశ్వర గుప్త,శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, పర్యావరణ ఇంజనీర్ సోమేశ్వరరావు, వారితో ఫ్లైఓవర్, రైల్వే జంక్షన్ రోడ్డు, నాయుడు కాలనీ మరియు మునిసిపల్ మార్కెట్ ఏరియాలో పర్యటించారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువన ఉన్న ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు వేయుటకు, ఆర్.టి.సి. కాంప్లెక్స్ రోడ్డులో ఉన్న సెంట్రల్ డివైడర్ వద్ద మొక్కలు వేయుటకు, ఖాళీ స్థలములలో ఉన్న చెత్తలను ఏరివేయించాలని, కాలువలలో సిల్టు తొలగించి నీరు ఫ్రీగా ఫ్లో అయ్యేవిధంగా చూడాలని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆదేశించారు. మునిసిపల్ మార్కెట్ ఏరియాలో ఆవులు వచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నట్లుగా తెలుసుకుని ఆవులు యొక్క యజమానులను గుర్తించి అవగాహన కల్పించాలని, నోటీసులు జారీ చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్‌ని ఆదేశించారు.

జాబ్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలి

ఉపాధి హామీ ఏపీవో సత్యవతి

విశాలాంధ్ర-వంగర : జాబ్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించేలా చూడాలని వంగర మండల ఉపాధి హామీ ఏపీవో ఎం సత్యవతి సూచించారు. వంగర మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ,టెక్నికల్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశం లోఆమె మాట్లాడుతూ ఉపాధి పనిలో వేతన దారులు పని గంటలు గరిష్టంగా 6 గంటలు పనిచేస్తే ప్రభుత్వ నిర్దేశించిన ప్రకారం రోజుకు 307 రూపాయలు వేతనం వచ్చేలా చూడాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 వరకు, మధ్యాహ్నాం నాలుగు నుంచి 6 గంటల వరకు పనిచేసేలా చూడాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో ఫారం ఫాంట్స్ పనిని త్వరితి గతిన పూర్తిచేయాలన్నారు. గతంలో ప్రారంభించిన పనులను పూర్తిచేసేలా ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు చూడాలన్నారు. ఎండల తీవ్రత వల్ల పనిలో ఉపాధి కూలీలు వడదెబ్బ తగలకుండా తగు చర్యలు చేపట్టాలని ఏపీ ఓ సత్యవతి సూచించారు. సమావేశంలో జె.ఈ ఏ.హరినారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు జక్కు తిరుపతిరావు, సాయి, వెంకటరమణ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం... మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం కొండ తామరాపల్లి జంక్షన్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విశాఖ జిల్లా ఆరి లోవకి చెందిన దినేష్ అక్కడికక్కడే మృతి చెందగా గరికన కార్తీక్ గద్దెపల్లి సింహాద్రిలు తీవ్రంగా గాయపడ్డారు వారు ముగ్గురు ఒకే మోటార్ బైక్ పై ఎస్ కోట నుంచి విజయనగరం వైపు అతివేగంగా వస్తూ కొండ తామరా పల్లి జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న ఖానాను బలంగా ఢీకొనడంతో తుళ్ళి చాలా దూరంలో ఎగిరిపడ్డారు మోటార్ బైకు పూర్తిగా నుజ్జు నుజ్జైనది ప్రమాద సమాచారమందుకున్న గంట్యాడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు క్షతగాత్రులు ఇద్దరిని చికిత్స నిమిత్తము అంబులెన్స్ లో విజయనగరం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

కేజీబీవీ పాఠశాలను ఎంఈఓ సందర్శన

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాటశాల పరిసరాలు, కిచెన్, స్టోర్ రూమ్ మొదలగునవి పరిశీలించారు. అంతరం 10వ తరగతికి రాబోయే విద్యార్థులకు ఈ వేసవి సెలవులలో రోజు వారీగా చదువుతున్న రోజు డైరీలో నోట్ చేయాలని పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమములో పాటశాల ప్రత్యేక అధికారి కిరణ్మయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొడగలవీధి పేదలకు నివాసం ఉన్నచోట పట్టాలు ఇవ్వాలి

సిపిఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 30 ప్రకారం గోడగల వీధిలో 60ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇళ్లకి 2 సెంట్లు ఉచితంగా రెగ్యులర్ చేసి ఇవ్వాలని సిపిఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దారు ఆఫీసు వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ. పేదలకు తెచ్చిన జీఓ పెద్దల ఉపయో గించు కో కుండా చూడాలని ఆయన కోరారు. గోడగల వీధి లో పేదలు ఇళ్ల తొలగించాలనిఒక ప్రైవేట్ వ్యక్తి 20 ఏళ్ల క్రితం ప్ర యత్నం చేస్తే ఆనాడు సిపిఎం పార్టీగా మేము అడ్డుకున్నామన్నారు. అప్పటి కలెక్టర్ పూనం మాలకొండయ్య దర్యాప్తును జరిపి ఇది ప్రభుత్వ భూమి అని నిర్ధారించారన్నారు. కానీ నాటి నుండి ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా నేటి వరకు పట్టాలు మంజూరు చేయ లేదన్నారు. సమస్య ప్రభుత్వ అధికారులు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు బి రమణ, నాగరాజు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చినభంటుపల్లి ఎంపీయుపీ పాఠశాల వార్షికోత్సవం

ఆకట్టుకున్న విద్యార్థులు నృత్యాలు

విశాలాంధ్ర-మెరకముడిదాం :మెరకముడిదాం మండలం చినబంటుపల్లి ఎంపీయుపీ పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురును ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అల్తి రాంబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన విద్యార్థుల్లో టీంవర్క్ మరియు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.స్వయంగా విషయాలపై అవగాహన పెంచుకుని వ్యక్తీకరిస్తారని, సమాజంలో ఏవిధంగా ప్రవర్తించాలో తెలుసుకుంటారని తెలిపారు. మన సంస్కృతి మీద అవగాహన పెంచుకుంటారని, బాధ్యతాయుత పౌరులుగా మెలుగుతారని తెలియజేశారు. పిల్లల్లో మానసిక అభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి, ఐక్యతకు వార్షికోత్సవ కార్యక్రమాలు నాంది పలుకుతాయని ఆయన తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, స్కిట్లు వేసి తల్లిదండ్రులను ఆనందపరిచారు. ఈ కార్యక్రమాల్లో మెరుగైన ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల వైస్ చైర్మన్ బోడసింగి ఉమ, పాఠశాల ఉపాధ్యాయులు జి అప్పలనాయుడు, కె త్రివేణి, బి శ్రీదేవి, ఆర్ నారాయణరావు, వి మోహన్‌రావు, అంగన్వాడీ కార్యకర్త ఎన్ హేమలత, ఆయా కె అశ్విని, కమిటీ మెంబర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికాస తరంగిణి ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవం

విశాలాంధ్ర-రాజాం : ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా రాజాం ఆదర్శ నగర్‌లో మద్దువలస క్యాంపు కార్యాలయం ఆవరణలో ఉన్న కోదండ సీతారామాలయం ప్రాంగణంలో మొక్క నాటే కార్యక్రమాన్ని వికాస తరంగిణి యోగ సాధకులు, రామాలయం కమిటీ సభ్యులు చేపట్టారు. ఈ సందర్భంగా వికాస తరంగిణి సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.టి.వి రమణ మూర్తి మాట్లాడుతూ పర్యావరణ ఆవశ్యకతను తెలియజేస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక విప్లవంలా చేపట్టాలని. తద్వారా పెరుగుతున్న భూతాపాన్ని అరికట్టవచ్చునని.ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని ప్రతి ఒక్కరూ గుడ్డ సంచుల్ని వాడాలని. ప్లాస్టిక్ వలన కలిగే అనర్ధాలను అందరికి తెలియజేయాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్.హరిప్రసాద్, వికాస తరంగణి రాజాం శాఖ అధ్యక్షులు. వాకచర్ల పైడిరాజు, గడే అప్పలనాయుడు, పెంకి చైతన్యకుమార్ పెంకి గౌరీశ్వరరావు, ఆర్.వి.జె.నాయుడు. మహాదాస్యం బాబ్జి, ఆర్నిపల్లి వెంకటనాయుడు, అడవిపల్లి శ్రీనివాసరావు, పందూరి వేణుగోపాలరావు. లెంక శ్రీహరి, గొర్లె శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పైపు లైన్‌లు, మంచినీటి కుళాయి మరమ్మతు పనులు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మెరకముడిదాం మండలంలో వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్య లేకుండా ఉండేందుకు గ్రామీణ త్రాగునీటి సరఫరా శాఖ (ఆర్ డబ్ల్యూఎస్)ఆయా పంచాయతీల్లో పైపు లైన్,మంచినీటి కుళాయి మరమ్మత్తు పనులుపై దృష్టి సారించింది. త్రాగునీటి ఎద్దడి నివారణకు అన్ని చర్యలు చేపట్టింది. ఇప్పటికే గ్రామీణ నీటి సరఫరా శాఖ సిబ్బంది ఏఏ గ్రామాల్లో బోర్లు, కుళాయిలు మరమ్మత్తులుకు గురయ్యాయో గుర్తించి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నారు. గత నాలుగు రోజులు నుండి మండలంలో పైపు లైన్,మంచినీటి కుళాయి మరమ్మత్తు పనులు చేపడుతున్నారు.ఇప్పటికే ఎం గదబవలస, ఎం రావివలస, గొట్టివల్లి, రామాయవలస తదితర పంచాయతీల్లో పైపు లైన్, మంచినీటి కుళాయి పనులును ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బంది చేపట్టటం జరిగింది. ఇంకా మిగతా పంచాయతీల్లో మరమ్మత్తు పనులు త్వరలో చేపట్టనున్నారు.ఈ మరమ్మత్తు పనులును ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ శివబాబు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం వేసవి తీవ్రంగా వున్న దృష్ట్యా ప్రజలుకు త్రాగునీటి ఇక్కట్లు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆయా పంచాయతీల్లో మరమ్మత్తు పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారని చెప్పవచ్చు.

వేసవి జాగ్రత్తలు పాటించాలి : పీహెచ్సీ డాక్టర్ అనిల్‌కుమార్

విశాలాంధ్ర-లక్కవరపుకోట:-మండలంలోని 31 గ్రామపంచాయతీలలో ఉన్నటువంటి ప్రజానీకమంతా ఎండలు తీవ్రతగా ఎక్కువగా ఉన్నందువలన ప్రతి ఒక్కరూ వేసవి జాగ్రత్తలు పాటించాలని మండల కేంద్రంలో గల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ బి అనిల్ కుమార్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బయట ప్రయాణం జరిగేటప్పుడు తప్పనిసరిగా గొడుగు పట్టుకుని ఎండ బారిన పడకుండా గొడుగు ఉపయోగించుకుని కాటన్ దుస్తులు ధరించాలని, చల్లని పానీయాలు మజ్జిగ, నిమ్మరసం కొబ్బరినీళ్లు, కర్బూజా వంటివి సేవించాలని, తెలిపారు. వడదెబ్బకు గురైనటువంటి వారు వెంటనే దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని వెంటనే ప్రథమ చికిత్స చేయబడుతుందని పరిస్థితి తీవ్రంగా ఉంటే ఒకటి సున్నా ఎనిమిది వాహనంలో పెద్ద ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని అన్నారు. తమ సిబ్బంది ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో గల సచివాలయంలో అందుబాటులో ఉంటారని వారిని వెంట వెంటనే ఆరోగ్య సలహాలు కొరకు సంప్రదించవచ్చునని అన్నారు.

సిహెచ్‌ఓ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వైద్య ఆరోగ్యశాఖలో గ్రామాల్లో ఉన్న సబ్ సెంటర్ మరియు వి హెచ్‌సిలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (సి హెచ్‌ఓ) ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిహెచ్‌ఓ ఉద్యోగులు తేజస్విని, మౌనిక, తరుణ్, ప్రసన్న తదితరులు నాయకత్వం వహించారు. ఈ ధర్నాకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సురేష్ మద్దతు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలకిపైగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు మారుతున్న వాళ్ల విధానాలు మాత్రం మారడం లేదని, కీలకంగా ఉన్న ఆరోగ్య శాఖలో ప్రజలకు సర్వీస్ అందించడంలో సిహెచ్వోలు కిలకంగా పనిచేస్తున్నారన్నారు. అటువంటి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయడంలో చిత్తశుద్ధితో ప్రభుత్వాల ఆలోచించి బకాయి ఉన్న ఇంటి అద్దెలు, కరెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలి, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ప్రకటించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలి, ఫేస్ యాప్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు తదితర సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు: సిఐ ఉపేంద్ర

విశాలాంధ్ర-రాజాం/సంతకవిటి : సంతకవిటి మండలం బొద్దూరు గ్రామంలో మత్తు పదార్థాలు, గాంజాయి, వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్ ఫ్రాడ్స్ పై రాజాం రూరల్ సిఐ ఉపేంద్రరావు గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఉచితంగా రక్తహీనత పరీక్షలు

విశాలాంధ్ర-డెంకాడ : ఇంటెన్సిఫైడ్ అనిమియా ఉచిత గ్రామ కాంపెయిన్ రఘుమండ గ్రామంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరు మాసాలు దాటిన వారందరికీ రక్త హీనత పరీక్షలు ఈరోజు నుండి ఐదు రోజులు (22.04.25 - 26.04.25) అనగా రోజుకు వంద ఇల్లులు చొప్పున 5 రోజుల్లో మొత్తం 450 ఇల్లులు పూర్తి చేయడం జరుగుతుందని, రక్త హీనతతో బాధపడుతున్న వారికీ ఐరన్ మాత్రలు మూడు నెలలు వరకు ఇవ్వడం జరుగుతుంది. ఈరోజు ఈ కార్యక్రమంను డిఐఓ డాక్టర్. అచ్యుతకుమారి పర్యవేక్షించడం జరిగింది. స్టాఫ్‌కు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఈఓ సిహెచ్.సత్యనారాయణ, యస్. సూరిబాబు, ఏఎన్ఎంలు రాజేశ్వరి, సుభద్ర, ఆశా కార్యకర్తలు గౌరీ, పైడిరాజు పాల్గొన్నారు.

సైన్ స్కూల్‌లో యూకేజీ విద్యార్థులకు స్నాతకోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాజాం : మంగళవారం రాజాం ది సన్ స్కూల్‌లో యూకేజీ విద్యార్థులకు స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ యాగటి దుర్గారావు, ఎమ్మార్వో ఎస్.కృష్ణంరాజు, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అశోక్ కుమార్ పాల్గొని విద్యార్థులకు సర్టిఫికేట్ అందించారు. విద్యార్థులు చక్కని నడవడిక, క్రమశిక్షణతో మంచి విద్యార్థులుగా సమాజానికి కృషి చేయాలని వీరు తెలిపారు. విద్యార్థులు, శ్లోకాలు, పద్యాలు, స్టోరీస్ చక్కగా అలరించారు. ప్రిన్సిపల్ వై. భారతి మాట్లాడుతూ విద్యార్థుల తల్లి దండ్రుల సహకారం మరియు ఉపాధ్యాయుల కృషితో విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నాము. చెప్పారు. విద్యార్థులు వివిధ రకాల పాటలు, నృత్యాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జల వనరుల శాఖ మంత్రిని కలిసిన మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్రావు

విశాలాంధ్ర-డెంకాడ : తారకరామా తీర్థసాగర్ ప్రాజెక్టును పరిశీలనకు వచ్చిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు డెంకాడం మండల మాజీ ఎంపీపీ పార్టీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖరరావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి నారు ఈ సందర్భంగా ఈ ప్రాజెక్టు పనులు పురోగతి ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నవధాన్యాలు సాగుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-బాడంగి : బాడంగి మండలం కోడూరు గ్రామంలో ఉపాధి హామీ పనులు వద్ద రైతులు, మహిళా రైతులు ఎస్హెచ్ జి సభ్యులు వద్ద మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో యూనిటీ ఇన్చార్జ్ వై సత్యనారాయణ నవధాన్యాలపై అవగాహన చేపట్టారు. నవధాన్యాలు వేయడం వలన భూసారం పెరుగుతుందని కలుపు నివారణ తగ్గుతుందని భూమి వైవిధ్యము పెరిగి భూమికి పోషకాలు అందుతాయన్నారు. వానపాముల అభివృద్ధి చెందుతాయని ప్రధాన పంటకు పోషకాలు అందుతాయని ఖర్చులు తగ్గుతాయని పంట దిగుబడి పెరుగుతుందని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పి సుభద్ర మేట్స్ రైతులు పాల్గొనడం జరిగింది.

భూ సమస్యలను పరిష్కరించుకోండి : ఆర్డీఓ

విశాలాంధ్ర- చీపురుపల్లి : రెండవ విడత సర్వేలో భాగంగా రైతులు వారి భూ సమస్యలను పరిష్కరించు కోవాలని చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిని బి.సత్యవాణి అన్నారు. చీపురుపల్లి మండలంలోని రెండవ విడత జరుగుతున్న భూ సర్వేలను సోమరాజుపురంలో ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వారీగా తమ తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఈ సర్వే ద్వారా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం రాజారావు సర్వే శ్రీనివాసరావు డిప్యూటీ తహసిల్దార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోషన్ పక్వాడా

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్: ఈనెల 8 నుండి 22 తేదీ వరకు జరుగుతున్న పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముగింపు కార్యక్రమాన్ని వీటి అగ్రహారం 3వ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అనూరాధ మాట్లాడుతూ బరువు తక్కువగా ఉన్న పిల్లలను, ఊబకాయం ఉన్న పిల్లల్ని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. హెల్దీ లంచ్ బాక్స్ అనే పేరుతో అన్నం పప్పు గుడ్డు పాలు తో పాటు ఆకుకూరలు, కాయగూరలు పండ్లు పిల్లలకు పెట్టాలని జంక్ ఫుడ్ వద్దని తెలిపారు. పిల్లలకు స్నాక్స్ రూపంలో వళ్ళు గాని బెల్లంతో ఇంట్లో తయారు చేసిన పప్పు ఉండలు, నువ్వు ఉండలు, కొబ్బరి ఉండలు పిల్లలకు పెట్టాలని తెలిపారు. కుటుంబ భోజనం పట్ల అవగాహన కల్పించారు. ఈ సంవత్సరం పోషణ అభియాన్ పోషణ పక్వాడా కార్యక్రమం లో నాలుగు థీమ్స్ కలిగి ఉన్నాయి. వెయ్యి రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించుట, లబ్ధిదారులు తమంతట తామే పోషణ ట్రాకర్ లో నమోదు చేసుకున్న విధానం పట్ల ప్రచారం చేయుట . కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం అమలు చేయడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపం నివారించుట, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు . చిన్నప్పటినుండి పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని ఇస్తే మంచి ఆరోగ్యంగా ఉండటమే కాకుండా శారీరిక ఎదుగుదల బాగుంటుందని తెలిపారు.అంతేకాకుండా పిల్లలు చురుకుగా ఉంటారు అన్ని అన్నారు.. తల్లులచే ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లలిత, కుమారి, సత్యవతి తల్లులు పాల్గొన్నారు.

మెరకముడిదాం : గర్భిణీగా నిర్ధారణ అయినప్పటినుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేంతవరకు ప్రతి గర్భిణీ గర్భవతి కాలంలో సరైన

పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి అన్నారు. మంగళవారము గరుగుబిల్లిలో పోషన్ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెలివరీ అయిన గంటలోపు తప్పనిసరిగా ముర్రుపాలు అందించాలని, ఆరు నెలలలోపు తల్లిపాలు తప్ప మరే ఏ రకమైనటువంటి ద్రావణాలు ఇవ్వకూడదని ఆయన అన్నారు. అదేవిధంగా ఏడవ నెల నుండి అదనపు ఆహారం మొదలు పెట్టాలని, విభిన్న రకాల ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలని, అలాగే రెండు సంవత్సరాలు వచ్చేంతవరకు సరి అయిన పౌష్టికాహారం అందించాలని ఇలా చేయడం వల్ల పిల్లలు శారీరకంగా మానసికంగా మేధోపరంగా అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు,ఎంపీటీసీ చిరంజీవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గురజాడ, గిడుగు, ఆదిభట్లను మర్చిపోయిన రాష్ట్ర ప్రభుత్వం : భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : రాష్ట్రంలోని ప్రముఖుల జయంతులు, వర్ధంతుల్ని అధికార కార్యక్రమాలుగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జాబితాలోకి గురజాడ,గిడుగు,ఆదిభట్ల లాంటి ప్రముఖుల పేర్లు లేకపోవడం తమకు బాధ కలిగించిందని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తన రచనలతో తెలుగు జాతికి సరికొత్త వెలుగుల మార్గం చూపిన గొప్ప రచయిత మహాకవి గురజాడ అప్పారావు,దళిత ఆదివాసీల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసి సవర జాతికి ప్రత్యేక లిపిని తయారు చేసిన గిడుగు, దేశ చరిత్రలోనే హరికథ కి ఒక రూపం ఇచ్చిన మహోన్నత వ్యక్తి ఆదిభట్ల నారాయణ దాసు లాంటి వ్యక్తులు రాష్ట్ర ప్రభుత్వం లోని అధికారులకు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కనీసం గుర్తుకు రాకపోవడం ఆచ్చర్యం అనిపించిందని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, లాంటి వారు గురజాడ అప్పారావు మాటలని నేటి తరానికి తెలియచెప్పే ప్రయత్నం ఢిల్లీ నుండి చేస్తుంటే రాష్ట్రంలో గురజాడ,ఆదిభట్ల, గిడుగు ల పేరు తో జయంతులు లేకుండా లిస్టులు విడుదల చేసి సాంస్కృతిక, కళా అభిమానులను అవమానించారని భీశెట్టి మండిపడ్డారు రాష్ట్ర ప్రభుత్వం లోని సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి, ఆ శాఖ అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన కోరారు,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అధికారికంగా ముగ్గురు పేర్లని ప్రకటించాలని, ఉత్తరాంధ్ర మంత్రులు వంగలపూడి అనిత,కొండపల్లి శ్రీనివాసరావు, కింజరాపు అచ్చంనాయుడు,గుమ్మిడీ సంధ్యారాణి ప్రభుత్వం పై వత్తిడి తేవాలని కోరారు,ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ప్రతినిధి బోర రమేష్,పౌర వేదిక ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

సోంపురం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బి.పి ఏ రాజు

విశాలాంధ్ర-వేపాడ : బడిగిడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యా శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయులు బిపిఏ రాజు అన్నారు.మంగళవారం సోంపురం,జాకేరు గ్రామాలలో పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా సోంపురం చింతబంద చెరువు పనిలో ఉన్న గ్రామస్తులను కలసి ప్రభుత్వ పాఠశాలల పని తీరును, సోంపురం పాఠశాల కున్న ప్రత్యేక సదుపాయాలను వివరించారు.ప్రత్యేక సదుపాయాలను తెలియజేసే కరపత్రములను అందజేసి తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్చవలసిన ఆవశ్యకతను వివరించారు.అలాగే జాకెరు గ్రామ పంచాయితీ సర్పంచ్ బుద్ధ చిన్నమ్మలు అప్పలనాయుడులను కలసి ప్రభుత్వేతర పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను గ్రామ పాఠశాల కు పంపించాలని కోరారు.అలాగే తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం తల్లికి వందనం తదితర పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసరావు, వి జగన్నాథం, సి ఆర్ పి ప్రసాద్,కమ్యూనిటీ మొబైలైజేషన్ ఇన్చార్జి ఆతవ రవి శంకర్,స్పోర్ట్స్ అండ్ గైడ్స్ ఇన్చార్జిలు పి.రమేష్ నాయుడు, పాఠశాల భద్రత రక్షణ ఇంచార్జి ఉపాధ్యాయులు, ఎస్.గోవిందరావు, కిచెన్ గార్డెన్ ఇన్చార్జి పి. సన్యాసి రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి బడా నేతల అండతో రెచ్చిపోతున్న భూకబ్జారాయళ్లు

జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ విసనగిరి

విశాలాంధ్ర-చీపురుపల్లి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బడా నేతల అండతో అనుచరులు కబ్జాలకు పాల్పడుతున్నారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విష్ణగిరి శ్రీనివాసరావు ఆరోపించారు. మంగళవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని జీ అగ్రహారంలో భూ కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులను ఆయన అడ్డుకున్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలను సైతం భూకబ్జాదారులు బెదిరించడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి పట్టణంలోని జి.అగ్రహారం రైల్వేస్టేషన్ దగ్గరలో ఉన్న 232/3 సర్వే నెంబర్‌లో 0.49 సెంట్లు గల సోమరాజు కోనేరుకు 8 లక్షల రూపాయలతో ఉపాధి హామీ పథకం కింద చెరువు అభివృద్ధి పనుల మంజూరు చేసినప్పటికీ, ఆచెరువు తమదని వైసీపీ భూకబ్జారాయలు ఉపాధి హామీ కూలీలను పనిచేయనీయకుండా తిరిగి వెనక్కి పంపివేసిన వైనం సరికాదన్నారు. దీనిపై సదరు స్థానిక ఎమ్మార్వో గారిని వివరణ కోరగా గతంలో ఆ సోమరాజు కోనేరుపై సర్వే జరిపి హద్దులు నిర్ణయించడమైందని, ప్రస్తుతం 22ఎలో ప్రభుత్వ భూమి గా ఉందని తెలియజేశారు అదేవిధంగా ఉపాధి హామీ పథకం ఏపీఓ ఈ విషయమై సమాధానం చెబుతూ పంచాయతీ తీర్మానంలో పనులను గుర్తించడం జరిగిందన్నారు. సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు భూకబ్జాల పైన దృష్టి సారించి అక్రమార్కులపైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రైతు ఉత్పాదక సంఘాల ద్వారా విత్తనాభివృద్ధి

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : రైతు ఉత్పాదక సంఘాల ద్వారా ఉత్తరకోస్తాలో విత్తనాభివృద్ధి చేయాలని పరిశోధనా సంచాలకులు డాక్టర్.పి.వి.సత్యనారాయణ చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతున్న ఉత్తరకోస్తా పరిశోధన,విస్తరణ సలహామండలి సమావేశములో రెండవ రోజు మంగళవారం విత్తన అభివృద్ధి మీద చర్చ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్. పి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ, ఉత్తరకోస్తా జిల్లాల్లో ముఖ్యంగా అనకాపల్లి, విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు కావలసిన వరి, నువ్వులు, వేరుశెనగ, గోగు, కట్టె జనుము, చిరుధాన్యాలకు రైతులే ఉత్పత్తి దారుల సంఘాలుగా తయారై, విత్తనాభివృద్ధి చేసుకొని అవసరమయిన విత్తనం తయారు చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న కమతాలకు జపాన్, చైనా పనిముట్ల నమూనాలు, యాంత్రికరణ వాడాలన్నారు. అనంతపురం నుంచి వచ్చిన డాక్టర్. విజయశంకర్ బాబు మాట్లాడుతూ, జిల్లా లలో ఉన్న చెరువులన్నిటి నుండి చెరువు మట్టిని పొలంలో వాడాలని సూచించారు. నేలలో చిసెల్ నాగలితో వేసవి దుక్కులు దున్నాలని చెప్పారు. రాష్ట్ర వరి ప్రధాన శాస్త్రవేత్త డా.యు. గిరిజారాణి మాట్లాడుతూ, సన్న రకాలు,మధ్యస్థ మినికిట్ రకాలు ఆర్జి ఎల్ 7034, 7039 రానున్న రోజుల్లో రాగోలు పరిశోధనా స్థానం నుండి అందుబాటులోకి అవకాశముందని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువు వేసి మాత్రమే తొలకరిలో పరిసాయం చేయాలని సూచించారు. చౌడు భూములలో అయితే యం.సి.యం రకాలను వాడుకోవాలని చెప్పారు.ఇంకా ఈ సదస్సులో రాష్ట్ర స్థాయియి పప్పు జాతుల ప్రధాన శాస్త్రవేత్త డా. డి.మోహన్ రెడ్డి, నూనెగింజలు ప్రధాన శాస్త్ర వేత్త డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయా పంటల దిగుబడి పెంచేందుకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వి.టి. రామారావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.పాత్రో, డా. కె. లక్ష్మణతో, నాలుగు జిల్లాల నుంచి ఎ.డి.ఎ లు, వ్యవసాయ,అనుబంధరంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తవలసలో అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర-రాజాం : రాజాం మున్సిపాలిటీ పరిధి కొత్తవలసలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం రాజాం మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని కమిషనర్ రామప్పలనాయుడు తెలిపారు.